

రోడ్డు పనులకు భూమి పూజ


బెజ్జూరు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హేటిగూడ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి బీజేపీ నాయకులు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, బాలకృష్ణ, రాకేష్, మహేష్, జలపతి, శంకర్, పుష్ప, నాగక్క, పద్మ, పోశయ్య, లింగయ్య, అశోక్, వెంకటేష్, రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు వసతులు కల్పించాలి

పెంచికలపేట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీలకు వసతులు కలిపంచాలని ఎంపీడీవో ఆల్బర్ట్ అన్నారు. ఎల్కపల్లి, బొంబాయి గూడ గ్రామాల్లో ఉపాధి హామీ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు 200 నుచి 300 వేతనం అందేలా చూసుకోవాలన్నారు. అనంతరం నర్సరీని పరిశీలించి సూచనలు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

పరీక్షా కేంద్రం తనిఖీ

జైనూర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తహసీల్దార్ ఆడ బీర్షావ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు సీసీ కెమెరాలు, పోలీసు బందోబస్తు మధ్య పకడ్బందీగా కొనసాగుతున్నాయని అన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. శుక్రవారం నిర్వహించిన ఇంగ్లీష్ పరీక్షకు 13 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూరింటెండెంట్ సరస్వతి తెలిపారు.



కాగజ్‌నగర్‌లో అంతర్గత మూల్యాంకన ప్రక్రియ పరిశీలిస్తున్న తనిఖీ బృందం(ఫైల్)

ముగిసిన 'పది' అంతర్గత మూల్యాంకనం

పదో తరగతిలో అంతర్గత మార్కుల కేటాయింపునకు జిల్లాలో విద్యాశాక పర్యవేక్షణ బృందాలను నియమించింది. ప్రతీ సబ్జెక్టుకు 20 చొప్పున అంతర్గత మార్కులు కేటాయించారు.

- జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు 162
- పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్న విద్యార్థులు 6,421

కాగజ్‌నగర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): పదో తరగతిలో అంతర్గత మూల్యాంకన ప్రక్రియ జిల్లాలో ముగిసింది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు తయారు చేసిన అసైన్‌మెంట్లు పరిశీలించేందుకు జిల్లా విద్యాశాఖ పర్యవేక్షణ బృందాలను ఆయా పాఠశాలలకు పంపించింది. ఫిబ్రవరి 13 నుంచి ప్రారంభమైన ప్రక్రియ 20 వరకు కొనసాగింది. జిల్లాలోని 162 ఉన్నత పాఠశాలలకు సంబంధించిన 6,421 మంది విద్యార్థులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి మూల్యాంకన ప్రక్రియను పూర్తి చేశారు. ప్రతీ పాఠ్యాంశానికి 20 చొప్పున అంతర్గత మార్కులు కేటాయించారు. వార్షిక పరీక్షల్లో వంద మార్కులు సాధించేందుకు ఈ మూల్యాంకన మార్కులు ఎంతగానో దోహదపడుతాయి. వీటి కేటాయింపునకు ప్రత్యేక బృందాలు పర్యవేక్షించాయి. ప్రధానోపాధ్యాయుడు, సబెక్టు ఉపాధ్యాయుడు, భాషా పండితులకు మూల్యాంకన బాధ్యతలను కేటాయించి ప్రక్రియను పూర్తి చేశారు. ఈ మేరకు మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.

● పాఠ్యాంశాల వారీగా మార్కులు

బృంద సభ్యులు పరిశీలించి పాఠ్యాంశాల వారీగా మార్కులు కేటాయిస్తారు. ఎఫ్ఎ01, ఎఫ్-4 వరకు ప్రతీ పాఠ్యాంశానికి సంబంధించిన పరీక్షలు, ప్రాజెక్టు వర్క్స్, టెక్స్‌బుక్స్, రైటింగ్ వంటి వాటిని పరిశీలించి 20 మార్కులను కేటాయించారు.ఈ జాబితాను జిల్లా కార్యాలయానికి, ఎంఈవో కార్యాలయానికి పంపించారు. వీటిని ఆన్‌లైన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వార్షిక పరీక్షలో 80 మార్కులతో పేపర్‌ను ఇస్తారు. మిగితా 20 మార్కులు మూల్యాంకనం ద్వారా కలిపి తుది ఫలితాల్లో వీటిని జోడించి విడుదల చేస్తారు. విద్యార్థులకు బట్టి పద్ధతి స్వస్తి చెప్పేందుకు ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని విశేషకులు చెబుతున్నారు. ప్రతి అంశంపై స్పష్టంగా అవగాహన పెరుగుతుందని, తద్వారా పది పరీక్షలు రాసేందుకు అన్నీ అంశాల పై పట్టు వస్తోందని తెలిపారు. ప్రాజెక్టులు, అసైన్‌మెంట్స్, ప్రాక్టికల్స్ పరీక్షలు నైపుణ్యాలను పెంచుతున్నాయని చెబుతున్నారు. ఒక సబ్జెక్టులో అంతర్గత మార్కులు 20లో తప్పనిసరిగా 7 మార్కులు, వార్షిక పరీక్షలో 80లో 28 మార్కులు సాధిస్తేనే ఉత్తీర్ణులయ్యే అవకాశం ఉంటుంది. అంత ర్గత మార్కులు ఎక్కువ సాధించిన వారికి వార్షిక పరీ క్షల్లో వచ్చేవాటికి కలిస్తే ఎక్కువపొందే అవకాశం ఉంటుంది.

ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి..

- ఉదయ్‌బాబు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్

పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు సంబంధించిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన అంతర్గత మూల్యాంకన మార్కుల జాబితాను ఆన్‌లైన్‌లో పొందుపరిచాం. జిల్లాలోని 162 పాఠశాలలకు సంబంధించిన 6,421 మంది విద్యార్థుల అంతర్గత మూల్యాంకన మార్కులు పకడ్బందీగా కేటాయించాం.

పద్మశాలీలు ఐక్యత చాటాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): పద్మశాలీలు ఐక్యతను చాటాలని సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల అంజనేయులు అన్నారు. ఈనెల 9న హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించే 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభల పోస్టర్లను సంఘ నాయకులతో కలిసి శుక్రవారం జిల్లా కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత పద్మశాలి సంఘం దేశంలోనే బలమైనదిగా ఎదిగిందన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఏకతాటిపై ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని పద్మశాలీలు అధిక సంఖ్యలో తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుండా శంకర్, అనుమాండ్ల శ్రీకాంత్, అల్లె శ్రీకాంత్, లింగయ్య, గుండా శ్యాం, శైలేందర్, ఏసయ్య, మోహన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

మిషన్ భగీరథ పైపులైన్ పరిశీలన



మిషన్ భగీరథ ట్యాంకును పరిశీలిస్తున్న అధికారులు

సిర్పూర్(టి), మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో 'బోరు నీరే ఆధారం' అని ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు, పైపు లైన్‌లను పరిశీ లించారు. ఈ సందర్భంగా మిషన్‌భగీరథ డీఈ పృథ్వీదర్‌రాజ్ మాట్లాడుతూ నీరు ట్యాంకులలో నీరు నిండిన తరువాత వృదా పోకుండా జాగ్రత్త పడాలన్నారు. ఎస్సీ కాలనీకి నీరు సరఫరా చేసే పైపు లైన్ పరిశీలించి సమస్య పరిష్కరించారు. ఆయన వెంట ఎంపీడీవో సత్యనారాయణ, ఈవో తిరుపతి, ఏఈ తదితరులు ఉన్నారు.

మహిళలు రాణించడం అభినందనీయం



కేక్ కట్ చేయిస్తున్న ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 7 (అంధ్రజ్యోతి): ప్రస్తుత రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో రాణించడం అభినందనీయమని ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువని చెప్పారు. ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని కొనియాడారు. పురుషులతో పోటీప డుతూ ఉద్యోగ అవకాశాల్లో వారితో సమానంగా పని చేయడం గొప్ప విషయమన్నారు. అనంతరం మహిళా పోలీసు సిబ్బంది చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ కరుణాకర్, ఎస్బీ సీఐ రాణాప్రతాప్, ఆర్ఐ పెద్దన్న, డీసీఆర్బీ సీఐ శ్రీధర్, సీఐ రవిందర్, ఎస్ఐలు తేజస్విని, సౌమ్య, తిరుమల, శిరీష పాల్గొన్నారు.

గ్రీన్‌చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి

జైనూర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): పంచాయతీల్లో విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికులకు గ్రీన్‌చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గ్రీన్‌చానల్‌లో వేతనాలు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో ఆనంద పడ్డామని౨ ఇంత వరకు వేత నాలు మంజూరు కావడం లేదని తెలిపారు.. కార్యక్రమంలో సోనేరావ్, కొద్దు, నాందేవ్, చిన్ను, మానిక్‌రావ్, నాగోరావ్, కాంబ్లే అంకుష్ పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌పై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి, పాల్గొన్న జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతిగౌడ్

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీ లు, గ్రామ పంచాయతీల్లో అక్రమ లే అవుట్లు, రిజిస్ట్రేషన్లు లేని ప్లాట్లను క్రమబద్ధికరిం చేందుకు ప్రభుత్వం కల్పించిన అవకా శంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్‌తో కలిసి ఎల్‌ఆర్ఎస్ ప్రక్రియపై పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు, వార్డు అధికారులు, రెవెన్యూ సిబ్బందితో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మా ట్లాడుతూ లే అవుట్ ప్లాట్ల క్రమబ ద్ధీకరణ దరఖాస్తులలో అర్హులైన వారు సుమారుగా 2,300 మంది ఉన్నారని చెప్పారు. ఈనెల 31వ తేదీ నాటికి పూర్తి ఫీజు చెల్లించినట్లయితే 25 శాతం మాఫీకి అవకాశం ఉందని తెలిపారు. దరఖాస్తుదారులు సమాచారం అందించి ఫీజు చెల్లించే విధంగా పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఫీజులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మిగతా దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులైన వారందరికీ ఎల్1 నుంచి ఎల్2 లాగిన్‌కు పంపాలన్నారు. అవసరమైన డాక్యుమెంట్లు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు భుజంగరావు, అం జయ్య, కార్యదర్శులు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో జనరిక్ కేంద్రాలు



మందులు కొనుగోలు చేస్తున్న డీఎంహెచ్‌వో తుకారాం

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రజలకు ప్రధానమంత్రి జన ఔషదీ పథకంలో భాగంగా జనరిక్ మందులను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం తెలిపారు. శుక్ర వారం జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి జనరిక్ మందుల దుకాణాన్ని సందర్శించి మందులు కొనుగోలు చేశారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జనరిక్ మందుల దుకాణాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మొక్కలను సంరక్షించాలి

లింగాపూర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): నర్సరీల్లో పెంచుతున్న మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రాంచందర్ అన్నారు. మండలంలోని లొద్దిగూడలో నిర్వహిస్తున్న నర్సరీలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వేసవిలో మొక్కలు ఎండిపోకుండా నిత్యం నీరు అందించాలని చెప్పారు. కార్యదర్శులు తరచూ పర్యవేక్షిస్తూ సిబ్బందికి సూచనలు చేయాలని ఆదేశించారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులు పరిశీలించారు. జాబ్‌కార్డు ఉన్నా ప్రతీ ఒక్కరికి పనులు కల్పిస్తామని అన్నారు. కార్యదర్శులు ఉపాధిహామీ పనులు జరిగే ప్రదేశాల్లో నీడ, నీటి సౌకర్యం కల్పించేం దుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆ యన వెంట మండల పంచాయతి అధికారి రజనీకాంత్ రెడ్డి, ఈజీఎస్ ఈసీ వినోద్, టీఏ సోరాజి, భీంరావు, పంచాయతి కార్యదర్శులు సాగర్, జగదీష్ తదితరులు ఉన్నారు.

'పది'లో పాత విధానమే

- వార్షిక పరీక్షల్లో 'గ్రేడింగ్' రద్దు

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి వార్షిక పరీక్షల విధానంలో విద్యాశాఖ పలు మార్పులు చేపట్టింది. ఇప్పటి వరకు ఉన్న గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేసింది. పాత పద్ధతిలోనే మార్కుల విధానాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. అలాగే నాలుగు పేజీల జవాబు పత్రాల స్థానంలో 24 పేజీల బుక్‌లెట్ ఇవ్వాలని నిర్ణయించింది. విద్యార్థులకు సరిపడా బుక్‌లెట్లు ఇప్పటికే జిల్లాకు చేరుకున్నట్లు సంబంధిత అధికారులు చ చెబుతున్నారు. జిల్లాలో 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. కాగా 6,421 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, జైనూర్, కౌటాలలో రిసీవింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఇప్పటికే ఈ కేంద్రాలకు 24 పేజీలు కలిగిన అన్సర్ బుక్‌లెట్లు చేరుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షల సమయంలో సీఎస్ పర్యవేక్షణలో రిసీవింగ్ కేంద్రాల నుంచి ప్రశ్నాపత్రాలతో పాటు అన్సర్ బుక్‌లెట్లను పరీక్షా కేంద్రాలకు తరలించనున్నారు. ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్‌తో పాట పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్, మెడికల్ సిబ్బంది, సీఎస్ విధులు నిర్వహించ నున్నారు. మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



జామ్నిలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి

జైనూర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో నిర్మిస్తున్న పశువుల పాకల పనుల్లో నాణ్యత పాటించాలని ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాంనాయక్ తండా, ఆశపెల్లి, జామ్ని తదితర గ్రామాల్లో ఆయన పశువుల పాకల పనులను పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న నర్సరీలను పరిశీలించారు. మొక్కలు ఎండి పోకుండా సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు.. ఆయన వెంట ఏపీవో నగేష్ తదితరులు ఉన్నారు.





పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఎంపీడీవోకు సీఐటీయూ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భగా పలువురు మాట్లా డుతూ పారిశుధ్యం, మంచినీరు, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్, హరితహారం, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామాలు, తదితర పనుల్లో నిరంతరం శ్రమిస్తూ కార్మికుల వ్యాధుల బారిన పడుతున్నారని చెప్పారు. ఇలా సేవలు అందిస్తున్న కార్మికుల సమస్యలపై అధికారులు దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంతోష్, స్వామి, అనిల్, నగేష్, వెంకటి, శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

వ్యాన్లలో అక్రమంగా తరలిస్తున్న పశువులు స్వాధీనం

రెబ్బెన, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర నుంచి హైదరాబాద్‌కు రెండు వ్యాన్లలో తరలిస్తున్న పశువులను స్వాధీనం చేసుకున్నామని టాస్క్‌ఫోర్సు సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. మహారాష్ట్ర, కౌటాల మండలంలోని వివిధ గ్రామాల నుంచి రెండు వాహనాల్లో శుక్రవారం ఎద్దులను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఎక్స్‌రోడ్డు వద్ద తనిఖీలు చేసి పట్టుకున్నట్లు చెప్పారు. వ్యాన్లలో 14 ఎద్దులను పట్టుకొని గోశాలకు తరలించామని అన్నారు. పశువులు రవాణా చేస్తున్న పరమేశ్వర్, వెంగల్‌దాస్, మోయిన్, మహబూబ్ భాస్కర్, సయ్యద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. పశువులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువులను వాహనాల్లో తరలిస్తున్నట్లు గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ కోరారు. ఈ దాడుల్లో ఎస్సై వెంకటేష్, పీసీ రమేష్, దేవేందర్, సంజీవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని ఒకరి ఆత్మహత్య

కౌటాల, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండాయిపేట గ్రామానికి చెందిన ఎల్ములే బాపురావు(51) అనే వ్యక్తి గురువారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్సై మధూకర్ తెలిపారు. బాపురావు ఐదు ఎకరాల్లో పత్తి సాగు చేశాడు. పంట దిగుబడి రాక పోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఉన్న దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు వివరించారు. బాపూరావు భార్య మాయబాయి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.





సింగరేణిలో ఒకే ఒక మహి'లా' అధికారి..

ఎస్ శిరీషారెడ్డి, డీజీఎం(లా), శ్రీరాంపూర్ ఏరియా



25 ఏళ్ల చిరుప్రాయంలోనే సింగరేణి ఉద్యోగంలో చేరిన ఆమె 20 ఏళ్లుగా లా అధికారిగా రాణిస్తున్నారు. కంపెనీకి చెందిన న్యాయ సంబంధిత సమస్యలు పరిష్కారం చేస్తూ సంస్థకు తన సేవలందిస్తున్నారు. ప్రస్తుతం డీజీఎం(లా)గా శ్రీరాంపూర్ ఏరియాలో విధులు నిర్వర్తిస్తున్నారు ఎస్. శిరీషారెడ్డి. మహిళలు ఎల్లప్పుడూ స్వతంత్ర భావాలు కలిగి ఉండాలంటున్నారు. న్యాయంగా తమకు రావాల్సిన హక్కుల కోసం పోరాడాలని, అ లాగే బాధ్యతలను సైతం తప్పకుండా నిర్వర్తించాలంటున్నారు. హక్కుల గురించి ప్రశ్నిస్తూ బాధ్య తలను విస్మరించడం సరికాదనేది ఆమె అభిప్రాయం. సమాజంలో అందరికీ సమాన హక్కులు ఉండాలని, ఉద్యోగాలు చేసే మహిళలు ఏదైనా సమస్య ఎదురైనప్పుడు అధైర్యపడొద్దని అంటున్నారు.

అందరికీ సమాన అవకాశాలుండాలి

చంద్రమణి, ఫారెస్ట్ మేనేజర్, ఎస్‌టీపీపీ



ఆమె చదువుకుంది వ్యవసాయం.. ప్రస్తుతం ఉద్యోగంలో భాగంగా సింగరేణి అటవీశాఖలో పనిచేస్తున్నారు. 23 ఏళ్లుగా సంస్థలో వివిధ హోదాల్లో కొనసాగుతున్నారు చంద్రమణి. 2002, జనవరిలో అటవీ శాఖలో ఉద్యోగం పొందారు. 2015లో పదోన్నతి పొంది జైపూర్ మండలంలోని ఎస్‌టీపీపీ ఫారెస్ట్ మేనేజర్‌గా వచ్చారు. అప్పటి నుంచి ఇక్కడే కొనసాగు తున్నారు. తన 23 ఏళ్ల సర్వీసుకాలంలో వందల హెక్టార్లలో అభయారణ్యాలు పెంచారు. నర్సరీలు ఏర్పాటు చేశారు. ఇందారం క్రాస్ రోడ్డు నుంచి జైపూర్ వైపు విస్తరించి ఉన్న 200 హెక్టార్ల అటవీ పెంపకం తనకు ప్రత్యేకమైనదిగా చెప్తారు చంద్రమణి. బొగ్గు తవ్వకం ద్వారా పర్యావరణానికి కలుగు తున్న నష్టాన్ని మొక్కల ద్వారా తిరిగే పొందేలా చేయడం తమ విధి అని పేర్కొంటారు ఆమె.

సింగరేణిలో సమాన అవకాశాలు

జి. రాజేశ్వరి, సెక్యూరిటీ గార్డు



అన్ని సంస్థల్లో మహిళల భాగస్వామ్యం నానాటికీ పెరుగుతోంది. సింగరేణిలో మహిళలు అన్ని విభాగాల్లో విధులు నిర్వరిస్తున్నారు. అయితే గతంలో కేవలం పురుషులకు మాత్రమే పరిమితమైన రక్షణ విభాగంలోనూ వారు అడుగిడారు. శ్రీరాంపూర్ ఏరియాలో 12 మంది మహిళలు సెక్యూరి టీ గార్డులుగా పనిచేస్తున్నారు. కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొందిన వీరంతా మొదట బదిలీ వర్కర్లుగా ని యమితులయ్యారు. పురుషులతో సమానంగా మహిళలకు సింగరేణిలో సమాన అవకాశాలు కల్పిస్తున్నారు. 2002లో కారుణ్య నియామకం ద్వారా రాజేశ్వరి ఉద్యోగం పొందింది. మొదట బదిలీ వర్కర్ డిసిగ్నేషన్‌గా, కొన్నాళ్లు ఆఫీసులో, తరువాత స్టోర్స్‌లో పనిచేసింది. అవకాశం రావడంతో 2024 జూలై నుంచి సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తోంది.



మగువా నీకు వందనం





- అవకాశాలే లేవన్న చోట నుంచి ఆకాశంలో సగమై..
- అన్ని రంగాల్లోనూ రాణిస్తున్న అతివలు
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

శ్రీరాంపూర్/ దండేపల్లి/ ఆసిఫాబాద్/ మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): తల్లిగా.. భార్యగా.. అక్కగా.. చెల్లిగా.. బిడ్డగా.. స్నేహితురాలిగా .. ఇలా పలు విధాలుగా మగువ తన జీవితంలో నడుస్తూ సమస్త మానవాళిని నడిపిస్తున్న తీరు వర్ణనాతీతం. ఎక్కడో బయటకు కనపడడానికి కష్టంగా ఉన్న రోజుల నుంచి ఇప్పుడు అన్నింటికీ ముందుండి నడిపించే స్థాయికి మహిళ చేరుకోవడం గొప్ప పరిణామం. 'ఏదైనా చెప్పాలనుకుంటే మగవాళ్లకు చెప్పండి.. ఏదైనా చేయాలనుకుంటే మాత్రం ఆడవాళ్లను అడగండి' అని ప్రపంచ మేధావులు కీర్తించారంటే మానవ జీవితంలో మహిళల పాత్ర ఏపాటిదో ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. దేశానికి రాజైనా ఓ తల్లికి బిడ్డే గా.. అన్న మాటలు అమ్మ గొప్పతనాన్ని ఎల్లప్పుడూ స్తుతిస్తూనే ఉంటాయి. ప్రస్తుతం ఆ రంగం.. ఈ రంగం.. అన్న తేడా లేదు. ఈ ప్రపంచంలో పురుషులు చేసే ప్రతీ పనిని మహిళలు చేయగలిగే స్థాయికి చేరుకున్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

మూడు దశాబ్దాలుగా ప్రజా సేవ..

కోవ లక్ష్మి. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే

మూడు దశాబ్దలుగా ప్రజా సేవలో రాణిస్తున్నారు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి. 1995లో ఎంపీటీసీగా కోవ లక్ష్మి విజయం సాధించారు. రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తూ రెండు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఎన్నికై ప్రజలకు సేవలు అందించారు. తండ్రి దివంగత మాజీ మంత్రి కొట్నాక భీం రావు వారసత్వాన్ని అంది పుచ్చుకొని జిల్లాలో తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగారు. తండ్రి బాటలోనే పయాణిస్తూ జిల్లా ప్రజలకు చేరువయ్యారు.



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

రాచకొండ ఆశాలత, మహిళ నాయకురాలు

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు సాగాలి. బాలికలు, మహిళలు ధైర్యం గా ముందడుగు వేస్తూ తమదైన రంగాల్లో రాణించాలి. సమాజంలో అసమానతలను తొలగించడంతో ప్రతి మహిళ భాగస్వామ్యం కావాలి. మహిళ దినోత్సవం వేదికగా కొత్త ఆలోచనలతో ముందడుగు వేయాలి. వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి. ఉన్నత చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుం దని, విద్యార్థినులు శ్రద్ధగా చదువుకుని గొప్ప స్థాయికి చేరుకోవాలి.



మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి..

గడ్డం నాగరాణి, మాజీ జడ్పీటీసీ, మామిడిపల్లి

మహిళలు మరింత చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఉంది. ప్రతి మహిళ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగితేనే ఏ రంగంలోనైనా అనుకున్నది సాధించవచ్చున్నారు. మహిళలు అభివృద్ధి చెందితేనే ఇల్లు, గ్రామం, దేశం, అభివృద్ధి చెందినట్లు. ఓటమి చెందామని వెనుకడుగు వేయకుండా గెలుపు కోసం ప్రయత్నించాలన్నారు.



గృహిణిగా.. ఉద్యోగిగా..

జాదవ్ అరుణబాయి, జిల్లా రవాణాశాఖ కార్యాలయం

ఇంటి బాధ్యతలతో పాటు ఉద్యోగిగా సేవలు అందిస్తున్నారు జాదవ్ అరుణబాయి రెండున్నర దశాబ్దలుగా ప్రభుత్వ ఉద్యోగంలో సేవలందిస్తూ వివిధ పదోన్నతులు పొంది ప్రస్తుతం జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో ఆడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పని చేస్తున్నారు. ప్రాథమిక, ఉన్నత విద్యను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివారు 1999లో రవాణా శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత సీనియర్ అసిస్టెంట్‌గా ఖమ్మంలో పనిచేసి ప్రస్తుతం ఆసిఫాబాద్ జిల్లాలో ఏవోగా సేవలందిస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలను పకడ్బందీగా నిర్వహిస్తూ పలుమార్లు ఉత్తమ సేవ పురస్కారాలను కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.



ప్రైవేటు వైద్యురాలిగా .. ప్రజలకు సేవలు..

డాక్టర్.. మర్రి ప్రవీణారెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మపర్సన్. మ్యాదరిపేట

దండేపల్లి మండలం మ్యాదరిపేటలో ఓ ప్రైవేటు ఆసుప త్రి నిర్వహిస్తూ నిరుపేదలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్నాం. గతంలో ఆదిలాబాద్ జిల్లా షరషత్ వైస్ చైర్‌పర్సన్ పదవి బాధ్యతలు చేపట్టి జిల్లా ప్రజలకు సేవలందించారు. మహిళలు స్వశక్తితో ఎదిగి అన్నిరంగాల్లో రాణించాలని చెబుతున్నారు.



మహిళల ఆర్థిక స్వావలంబన కోసం..

పొర్తెటి శ్రీదేవి, జిల్లా మహిళా సమైఖ్య అధ్యక్షురాలు

జిల్లాలోని మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పాటు పడుతున్నారు జిల్లా మహిళా సమైఖ్య అధ్యక్షురాలు పొర్తెటి శ్రీదేవి. బెజ్జూరు మండలం కుకుడ గ్రామానికి చెందిన ఈమె గ్రామాలలోని స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడమే కాకుండా వారి ఆర్థికాభి వృద్ధికి తోడ్పడుతున్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహించడం, రుణాలు ఇప్పించి తిరిగి చెల్లించే విధంగా కృషి చేస్తున్నారు. దీంతో ఇటీవల జనవరి 26న ఢిల్లీలో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు కేంద్ర ప్రభుత్వం శ్రీదేవికి ఆహ్వానం పలికింది.



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కాసిపేట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): సోమగూడెం ఆటో స్టాండ్ సమీపంలో శుక్రవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైందని కాసిపేట ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం సోమగూడెం ఆటో స్టాండ్ సమీంపలో దేవాపూర్‌కు వెళ్లే బీటీ రోడ్డుపై 45 నుంచి 50 సంవత్సరాల మధ్య గల వ్యక్తి మృతదేహాన్ని గమనించిన స్థానికులకు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులకు ఆనవాళ్లు దొరక్క పో వడంతో గుర్తు తెలి యని మృతదేహంగా కేసు నమోదు చేశారు. మృతుడు భిక్షాటన చేస్తుంటాడని స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో బద్రపరిచారు.

అధికారులతో వాగ్వాదం

పెంచికలపేట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో శుక్రవారం అటవీ శాఖాధికారులు, ఆగర్‌గూడ గ్రామస్థుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సుమారు 50 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్నామని, కూలిన ఇల్లు మళ్లీ కట్టుకుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని అటవీ అధికారులను గ్రామస్థులు నిలదీశారు.

దివ్యాంగులకు యూడీ ఐడీ కార్డు



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు ప్రస్తుతం అందిస్తున్న సదరం సర్టిఫికెట్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం యూడీ ఐడీ కార్డు (యూనిక్ డిజెబిలిటి ఐడెంటిటి కార్డ్) అందుబా టులోకి తీసుకు వచ్చిందని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాల కల్పన, చేపట్టాల్సిన చర్యలపై ఆసుపత్రి పర్యవేక్షకులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఇంజ నీరింగ్ విభాగం అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు యూడీ ఐడీ ఇవ్వనుందని చెప్పారు. ఇప్పటి వరకు 7 కేటగిరిలలో సదరం సర్టిఫికెట్ అందిస్తున్నారని చెప్పారు. ఇక నుంచి 21 కేటగిరీల్లో అందిచ నున్నారని తెలిపారు.మార్చి 1 నుంచి అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తరాం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి చర్యలు

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. పీఎంశ్రీ పథకంలో భాగంగా ఎంపికైన జిల్లాలోని వాంకిడి కేజీబీవీ పాఠశాల అదనపు తరగతుల నిర్మాణ స్థలాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో లోకేశ్వరరావు, తహసీల్దార్‌తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుటుందని చెప్పారు. ఇందులో భాగంగా వాంకిడి కేజీబీవీ విద్యా లయంలో రూ.3.25 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. పనులు సకాలంలో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గుడుంబా పట్టివేత

భీమారం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): భీమారం మండల కేంద్రంలోని మైమ్మ వాడలో బూరు గుపల్లికి చెందిన భుక్య వెంకటేష్ గుడుంబాను అమ్ముతుండగా అతన్ని పట్టుకున్నట్లు ఎస్‌ఐ శ్వేత తెలిపారు. గుడుంబా విక్రయిస్తున్నాడనే డయల్ 100కు సమాచారం రావడంతో అక్కడకు వెళ్లి ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గుడుంబా అమ్మినా, తయారు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు గమనిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.

కీచక ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

భీమిని, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా భీమిని మండలంలో విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన జగ్గాయ్యపేట ప్రాథమిక పాఠశాల టీచర్ రేగుచెట్టు రమేష్‌పై సస్పెన్షన్ వేటు పడింది. రమేష్‌ను సస్పెండ్ చేసినట్టు జిల్లా విద్యాధికారి యాదయ్య శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈవో కృష్ణమూర్తి తెలిపారు. జగ్గాయ్యపేట ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదవుతున్న బాలికను వారం రోజుల క్రితం రమేష్ తాకరాని చోట తాకి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు తెలియజేయడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిబ్రవరి 28న భీమిని పోలీసులు రమేష్‌పై పోక్సో కేసు నమోదు చేశారు. రమేష్ ప్రవర్తనపై గతంలో కూడా పలు ఆరోపణలున్నాయి. రమేష్‌పై విద్యాశాఖ అధికారులు శాఖపరమైన చర్యలు తీసుకున్నారు.

ఒప్పంద పద్ధతిన పోస్టుల భర్తీకి చర్యలు

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో పని చేసేందుకు ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ఒప్పంద పద్ధతిన భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 31వ తేదీలోగా అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

బెజ్జూరు, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): పల్లెల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మారు మూల గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని చెప్పారు. రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తుందన్నారు. రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి తదితర పథకాలు అమలు చేస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు పాటుపడుతోందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీవర్ధన్, జగ్గాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందజేయాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న రేగుంట చంద్రశేఖర్

జైపూర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్టు పరిధిలోని గుత్తేదారుపల్లె ఓపెన్‌కాస్టు నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందజేయాలని ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి,, కలెక్టర్ కుమార్ దీపక్‌కు శుక్రవారం సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు రేగుంట చంద్రశేఖర్ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు, భూములు కోల్పోయిన వారు అప్పటి ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం పట్టించుకోకుండా కాలయాపన చేశారన్నారు. అప్పటి తహసీల్దార్, ఆర్డీవో విచారణ చేసినప్పటికీ నష్టపరిహారం అందలేదని తెలిపారు. నష్టపరిహారం చెల్లించకుండానే కట్టుకున్న ఇండ్లను కూల్చివేశారని వివరించారు. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి సింగరేణి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. కార్యక్రమంలో నాయకులు ముడిమడుగుల రాజేందర్, రామకృష్ణ, కిష్టయ్య, సల్లూరి విజయలక్ష్మి పాల్గొన్నారు.

కార్మికులకు సొంతింటి పథకం అమలుకు నిర్ణయం

- త్వరలో విధి విధానాలు రూపొందిస్తామని వెల్లడి
- సీఎండీతో స్ట్రక్చర్ సమావేశంలో పలు అంశాలపై చర్చలు



సమావేశంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

శ్రీరాంపూర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): కార్మికులకు సొంతింటి పథకం అమలుకు స్ట్రక్చర్ సమావేశంలో నిర్ణయించారు. సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాంతో శుక్రవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన 38వ స్ట్రక్చర్ సమావేశంలో కార్మికులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య తెలిపారు. పెర్క్స్‌పై ఆదాయపు పన్నును చెల్లించేందుకు కమిటీని వేశారని చెప్పారు. సొంతింటి పథకం అమలు చేసేందుకు అంగీకరించి, కమిటీలో విధివిధానాలు రూపొందిస్తామన్నారని తెలిపారు. హైదరాబాద్‌లో కార్పొరేట్ ఆస్పత్రి ఏర్పాటుకు అంగీకరించారని చెప్పారు. రిటైర్ అయి హైదరాబాద్‌లో ఉంటున్న కార్మికులకు సింగరేణి భవన్‌లో మందులు ఇవ్వనున్నారని అన్నారు. కంపెనీ ఆస్పత్రిలో జాయిన్ అయితే రిటైర్డ్ కార్మికులకు 40 శాతం కటింగ్ చేయరని తెలిపారు. అన్ని గనులు, విభాగాలలో కార్మికులకు లాకర్లు, కప్‌బోర్డులు, ఆఫీస్‌లో ఫర్నిచర్ ఏర్పాటు చేసేందుకు అంగీకరించారని చెప్పారు. సెక్యూరిటీ, హాస్పిటల్ సిబ్బంది, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్లు, తదితరులకు డిసిగ్నేషన్లు మార్చేందుకు అంగీకరించారని, బదిలీ వర్కర్‌కు బదులుగా జనరల్ అసిస్టెంట్ ట్రైనీగా ఇస్తారని తెలిపారు. డిస్మిస్ అయ్యి ఏదైనా ఒక ఏడాదిలో 100 మస్టర్లు ఉంటే వారికి ఒక అవకాశం కల్పించేం దుకు ఒప్పుకున్నట్లు తెలిపారు. జేఎంఓ, జేటీఓ, జేఏఓలకు ఏ గ్రేడ్‌లో 5 ఏళ్లు ఉన్నవారికి ఈ-1 గ్రేడ్‌కు అర్హత ఇచ్చేందుకు ఒప్పుకున్నారని అన్నారు. మారుపేర్లపై పనిచేసిన వారి పిల్లలకు, పుట్టిన తేదీ సర్టిఫికెట్లు పెట్టిన వారికి, విజిలెన్స్ పెండింగ్ కేసుల వారికి ఒక కమిటీ వేసి పరిష్కరించనున్నారని తెలిపారు. దీంతో పాటు 11 రకాల అలవెన్సులు పెంచేందుకు అంగీకారం కుదిరిందన్నారు. గతంలో డైరెక్టర్ (పా)తో జరిగిన సమావేశంలో అంగీకరించిన వాటన్నిం టికి సీఎండీ అప్రూవల్ ఇచ్చారని తెలిపారు. త్వరలోనే అమలుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. సమావే శంలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు కె సారయ్య, కె వీరభద్రయ్య, వైవీ రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య, అక్బర్ అలీ, రామ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఐకే1ఏ గనిని సందర్శించిన విద్యార్థులు

జైపూర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఐకే1ఏ గని, ఐకే ఓపెన్‌కాస్టును ఇందారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం సందర్శించారు. ఓపెన్‌కాస్టు నుంచి బొగ్గు తవ్వకాన్ని, సరఫరా విధానాన్ని విద్యార్థులకు ఓపెన్‌కాస్టు గని మేనేజర్ రవికుమార్ వివరించారు. 150 మీటర్ల నుంచి బొగ్గును తవ్వడం, పంపిణీ చేస్తున్న విధానాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు. ఉత్పత్తి అవుతున్న బొగ్గు చాలా ప్రామాణికంగా ఉందని, దేశవ్యాప్తంగా ఇక్కడి బొగ్గును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మూడు షిఫ్టుల ద్వారా కార్మికులు పనిచేస్తూ బొగ్గును తీస్తారని వివరించారు. కార్మికుల భద్రత కోసం సింగరేణి యాజమాన్యం అనేక రక్షణ చర్యలు తీసుకుంటుందని, భవిష్యత్‌లో విద్యార్థులు గనుల్లో పనిచేయడానికి కృషి చేయాలని చెప్పారు. ఓపెన్‌కాస్టు వ్యూ పాయింట్ నుంచి విద్యార్థులు బొగ్గు తవ్వకాలను పరిశీలించారు. విద్యార్థులప్రశ్నలకు సమాధానం చెప్పారు. దీనిపై పూర్తిగా అవగాహన కల్గినట్లు విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి, సంధ్యారాణి, మంజుల, పద్మ, రమేశ్, రవీందర్ పాల్గొన్నారు.


జైపూర్, భీమారం మండలాల మధ్య గల అటవీ ప్రాంతంలో మిషన్ భగీరథ నీటితో ఏర్పాటు చేసిన కుంట

వన్యప్రాణుల దాహార్తి తీరేలా

అడవుల్లో నీటి కుంటలతో పాటు సోలార్ బోర్ల ఏర్పాటు

సత్ఫలితాలు ఇస్తున్న అటవీ అధికారుల చర్యలు

జన్నారం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : కవ్వాల టైగర్ జోన్‌లోని జన్నారం డివిజన్‌లో వన్య ప్రాణుల దాహార్తిని తీర్చేందుకు ప్రతియేడు అటవీ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టేది. వేసవిలో వన్య ప్రాణులు దాహార్తి తీర్చుకునేందుకు రోడ్లపైకి వచ్చి వాహనాలు ఢీకొని, గ్రామాల శివారులోకి వచ్చి కుక్కల దాడిలో మృత్యువాత పడేవి. వీటిని అరికట్టేందుకు ప్రతియేడు అభయారణ్యంలో కుంటలు నిర్మిస్తూ వన్య ప్రాణుల దాహార్తిని తీర్చేందుకు అటవీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో గత సంవత్సరం చేపట్టిన చెరువులు, కుంటలు సత్ఫలితాలు ఇచ్చాయి. దీనికి తోడు కడెం ఆయకట్టు ప్రధాన కెనాల్ అడవి గుండా వెళ్తుండడంతో కెనాల్ పక్కనే చెరువులను, కుంటలను తయారు చేసి నీటి నిల్వలు పెంచారు. దీంతో వన్య ప్రాణులకు నీటి లభ్యత అధికం కావడంతో వన్యప్రాణులు మృత్యువాత పడడం పూర్తిస్థాయిలో తగ్గింది. ఈ యేడు ప్రత్యేకంగా మరికొన్ని చోట్ల దట్టమైన అటవీ ప్రాంతంలో సోలార్ పంపులను ఏర్పాటు చేస్తున్నట్లు అటవీ అధికారులు చెబుతున్నారు.

ప్రత్యేక చర్యలు

ఇప్పటికే అభయారణ్యంలో కుంటలు, చెరువు, సాసర్ వెల్‌లు ఉండగా వీటికి తోడు మరిన్ని సోలార్ పంపుసెట్లను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో నిరంతరం సోలార్ ద్వారా నీటి లభ్యత పెరిగి వన్య ప్రాణుల దాహార్తి తీరుతోంది.

ఈ యేడాది ఎండలే ఎండలు

రెండేళ్ల నుంచి పోలిస్తే ఈ యేడాది ఉష్ణోగ్రతలు అత్యధికంగా ఉంటాయని అటు వాతావరణ శాఖ హెచ్చరిస్తుండడంతో వన్య ప్రాణుల దాహార్తి కోసం ముందస్తు చర్యలు చేపట్టే దిశగా అధికారులు ఉన్నారు. చెరువుల్లో, వాగుల్లో చెలిమలు తోడడంతో భూగర్భ జలాలు తేలికగా లభించే ప్రాంతాల్లో నీటి కుంటలను ఏర్పాటు చేస్తున్నారు.

కడెం కెనాలే ఆధారం

కడెం ప్రధాన కెనాల్ కవ్వాల టైగర్ జోన్‌లోని జన్నారం డివిజన్‌లోని అడవిలో గల కొన్ని ప్రాంతాలకు నీటి లభ్యతను ఇచ్చే ఏకైక వనరుగా నిలిచింది. పొలాలకు వెళ్లే నీటి నుంచి చెలిమలకు, కుంటలకు నీటిని మళ్లించడం, ఎత్తైన ప్రాంతాల్లో డీజిల్ మోటార్ల ద్వారా నీటిని తోడడం వల్ల నీటి లభ్యత పెరగడం తేలికగా మారింది. దీంతో వన్య ప్రాణులకు నీరు పుష్కలంగా లభిస్తుంది.

మూగ జీవాల దప్పిక తీర్చి

జైపూర్: కొందరు అధికారుల ఆలోచన కొన్ని మూగ జీవాల దప్పిక తీర్చింది. మనసుంటే మార్గం ఉంటుంది అనే నానుడిని నిజం చేస్తూ రూ. లక్షలు వెచ్చించినా చేకూరని ప్రయోజనాన్ని కేవలం స్వల్ప ఖర్చుతో సాధించారు. అది కూడా ఇతరులకు ఉపయోగపడని నీటిని దారి మళ్లించి మూగ జీవాల దప్పిక తీర్చారు. జైపూర్, భీమారం మండలాల మధ్యలో గల అటవీ ప్రాంతం గుండా మిషన్ భగీరథ నీటి పైపులైన్ వెళ్తుంది. ఈ మార్గంలో అక్కడికక్కడ వాల్వులు ఉండడం, వాటి నుంచి నీరు లీకేజీ కావడం సర్వసాధారణం.

కానీ ఆ నీటిని వృధాగా పోని వ్వకుండా జిల్లా అటవీ అధికారులు, సిబ్బంది అటవీ జంతువుల దప్పిక కోసం వినూత్నంగా ఆలోచించారు. సుమారు రూ. 1.20 లక్షల ఖర్చుతో పైపులైన్ నుంచి సుమారు 200 మీటర్ల దూరం కాలువను అడవిలోపల గుంతను తవ్వి అందులో నీటిని నింపి వన్య ప్రాణుల దాహార్తిని తీరుస్తున్నారు. ఇదే తీరును మరిన్ని చోట్ల అమలు పరిస్తే ఎంతో మేలు చేసినట్లు అవుతుందని అటవీ అధికారుల కృషిని జంతు ప్రేమికులు అభినందిస్తున్నారు.

అటవీ శాఖ ఆధ్వర్యంలో కుంటల నిర్మాణం

భీమారం : మండల కేంద్రంలోని ఫారెస్టు డిపో సమీపంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణుల సంరక్షణ, పశువులు, పక్షుల కోసం అటవీ శాఖ అధికారులు కుంటల నిర్మాణం చేపట్టారు. ఎండలు దం డి కొడుతుండడంతో అటవీ శాఖ ఆధ్వర్యంలో రూ. 85 వేలతో కుంట నిర్మాణం చేపట్టారు. వేసవిలో నీరు లేక అటవీ జంతువులు, పశువులు, పక్షులు నీటి కోసం ఇబ్బందులు పడకుండా అటవీ డిపోకు వంద మీటర్ల దూరంలో కుంటను నిర్మించారు. రోడ్డుకు ఆనుకుని ఉన్న మిషన్ భగీరథ అండర్ గ్రౌండ్ పైపులైన్ నుంచి కనెక్షన్ ఇవ్వడంతో కుంటలోకి నీరు సరఫరా అవుతుంది. ఎండకాలంలో సైతం కుంటలో పుష్కలంగా నీరు ఉండడంతో వన్యప్రాణులకు, పశువులకు నీటి కొరత ఉండదని అటవీ అధికారులు పేర్కొంటున్నారు.

దాహార్తి తీర్చేందుకు నీటి కుంట నిర్మాణం : రత్నాకర్, ఎఫ్ఆర్‌వో



భీమారం మండలంలోని కవ్వాల రిజర్వ్ ఫారెస్టు పరిధిలో కలప డిపోకు సరిగ్గా వంద మీటర్ల దూరంలో రూ. 85 వేలతో వన్య ప్రాణులు, పశు వులు, పక్షుల దాహార్తిని తీర్చేందుకు నీటి కుంటను ఏర్పాటు చేశాం. ఎండాకాలం నీటి కొరత ఉండ కూడదని కుంటను నిర్మించాం. కుంట ప్రాంతం నుంచి చుట్టూ ఐదు కిలోమీటర్లవరకు అటవీ ప్రాంతం ఉండడంతో కుంట నిర్మించి నీటితో నింపాం. రాబోయే రోజుల్లో మరిన్ని కుంటలను ఏర్పాటు చేస్తాం.






జైపూర్ అటవీ ప్రాంతంలో నీటి కోసం తవ్విన కాలువ, జన్నారం మండలం ఇందన్‌పల్లి రేంజ్‌లో ఏర్పాటు చేసిన నీటి కుంట.. భీమారం ఫారెస్టు డిపో సమీపంలో ఏర్పాటు చేసిన నీటి కుంట

అభివృద్ధి పనులకు మోక్షం

(3వ పేజీ తరువాయి)

గృహాలు ఏర్పాటు చేసుకున్న వారికి కొంత మేర నష్టం వాటిల్లే అవ కాశాలు ఉన్నాయి. రోడ్డును ఆనుకొని ఉన్న ఇండ్లను తొలగించాల్సి రావడంతో ప్రజలు ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

● గోదావరిపై వంతెనకు ఎట్టకేలకు మోక్షం...

మంచిర్యాల జిల్లా కేంద్రంలో గోదావరిపై మంచిర్యాల-పెద్దపల్లి జిల్లాలను కలుపుతూ అంతర్‌జిల్లా వంతెన నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. ఇంతకుముందు గోదావరిపై మంచిర్యాల- అంతర్గాం మధ్య రూ.169కోట్లతో వంతెన నిర్మాణానికి పరిపాలన అనుమతులు రాగ 2023 జూన్‌లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వర్చువల్‌గా ప్రారంభించారు. పనులు ప్రారంభించే దశలో ఉండగా అనివార్యకారణాల వల్ల ఆ వంతెన రద్దయింది. ప్రస్తుతం వంతెన నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. హాజీపూర్ మండలం ముల్కల్ల వద్ద గోదావరిపై వంతెన నిర్మాణం చేపట్టేందుకు అనుమతులు మంజూరయ్యాయి. ముల్కల్ల-అంతర్గాం వద్ద ఈ వంతెనను నిర్మించనుండగా నేరుగా బసంతనగర్ వద్ద జాతీయ రహదారితో అనుసంధానం చేయనున్నారు. ఈ వంతెన నిర్మాణం జరిగితే మంచిర్యాల నుంచి బసంత్‌నగర్ వరకు కేవలం 15 నిమిషాల వ్యవధిలో ప్రయాణం చేసే వీలు కలుగుతుంది.

● జాతీయ రహదారి విస్తరణకూ మోక్షం..

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా నుంచి క్యాతన్‌పల్లి వరకు ఉన్న రహదారిని కూడ ఆరు వరుసలుగా విస్తరించేందుకు అనుమతులు లభించాయి. క్యాతన్‌పల్లి వద్ద ఇప్పటికే ఉన్న చంద్రాపూర్-శ్రీరాంపూర్ హైవే వరకు రోడ్డును విస్తరించనున్నారు. దీంతో మంచిర్యాల నుంచి క్యాతన్‌పల్లి వరకు ఇప్పటి వరకు రెండు వరుసల రోడ్డుతో ఇబ్బందులు పడుతున్న వాహనచోదకులు రోడ్డు విస్తరణతో కష్టాలు తీరనున్నాయి. ఆయా పనులకు పరిపాలన అనుమతులు జారీ చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్‌రాజ్


రికార్డులను పరిశీలిస్తున్న జిల్లావైద్యాధికారి హరీష్‌రాజ్

దండేపల్లి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించి మంచి వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్ అన్నారు. దండేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుప త్రికి వచ్చిన రోగులకు కాసేపు ముచ్చటించి వైద్య సేవలు అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు, రిజిష్టర్లు, వైద్యుల సేవలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సతీష్, డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సినియర్ అసిస్టెంట్, స్టాఫ్ నర్సు రాణి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అవసరాలకు సరిపడా ఇసుక లభ్యతకు చర్యలు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి పనులు, ప్రజల అవసరాలకు సరిపడ ఇసుక లభ్యతను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కుమార్‌దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన భవనాలు, సీసీ రోడ్లు, ప్రజలకు గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుక లభ్యతను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

మందమర్రిటౌన్, మార్చి7(ఆంధ్రజ్యోతి): చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నిరంతరం కృషి చేస్తున్నారని అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు బండి సదానందం యాదవ్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికైన సంవత్సరకాలంలోనే వందకోట్ల నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.

మక్కలు దొంగలించిన ఇద్దరి అరెస్టు

వేమనపల్లి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : కల్లెంలో ఆరబెట్టిన మక్క ధాన్యాన్ని దొంగలించిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు నీల్వాయి ఎస్‌ఐ శ్యామ్‌పటేల్ తెలిపారు. ఇందారం గ్రామానికి చెందిన రేగుంట వంశీ, మంతెన శ్యామలలు వేమనపల్లి మండలంలో మంగెనపల్లి గ్రామానికి చెందిన ఆత్రం వెంకటస్వామికి చెందిన మక్క ధాన్యాన్ని గురువారం దొంగలించారు. రైతు వెంకటస్వామి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా శుక్రవారం వంశీ, శ్యామలను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఆటోను స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

జైపూర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : రక్తదాన ప్రాణదానంతో సమానమని ఏజీఎం రమేష్ చంద్ర సాహరా పేర్కొన్నారు. పీఈఎస్ ఇంజనీర్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో 54వ రక్షణ వారోత్సవాల సందర్భంగా పవర్ ప్లాంట్‌లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సింగరేణి అధికారులు మహేందర్‌రెడ్డి, శివకృష్ణ, పులి సురేష్, శర్మ, శ్రీనివాస్, రెడ్‌క్రాస్ సొసైటి కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్, డాక్టర్ స్పందన, సూపర్ వైజర్ మాధవి పాల్గొన్నారు.

ఎంసీసీ కంపెనీ ఆవరణలో అగ్ని ప్రమాదం

మంచిర్యాలక్రైం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణంలోని ఎంసీసీ కంపెనీలోపల శుక్రవారం అగ్ని ప్రమాదం సంభవించింది. ఎంసీసీ కంపెనీలో అద్దెకు ఉంటున్న ఎన్‌జీవో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్‌కేజీఎస్ సంఘ సంస్థకు సంబంధించిన గోబల్ గ్యాస్ పైకప్పులకు నిప్పంటుకోవడంతో అవి పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలార్పాడు. అగ్నిమాపక సిబ్బంది లీడింగ్ ఫైర్‌మెన్ అరుణ్‌కుమార్, డ్రైవర్ ఎంఏ రహీం, ఫైర్‌మెన్ రాజేందర్, రమేశ్, శ్యాంసుందర్‌లు స్పందించి మంటలను ఆర్పివేశారు.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలని వినతి

మందమర్రిరూరల్, మార్చి7 (ఆంధ్రజ్యోతి) : మందమర్రి మండలంలోని శ్రీచైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్ర వారం విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ ఎంఈవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. పాఠశాలలో అన్ని సౌకర్యా లు కల్పించాల్సి ఉన్నా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కార్యక్రమంలో క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి

మందమర్రిరూరల్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : రంజాన్ పండగ సందర్భంగా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతూ ముస్లీం నాయకులు శుక్రవారం కలెక్టర్ కుమార్‌దీపక్‌కు వినతి పత్రం అందించారు. రంజాన్ పండగ సందర్భంగా గత ప్రభుత్వం మసీదులకు రంగులు వేయడానికి సహాయం అందించేదని, ఇమామ్ మౌజన్‌లకు ప్రతి నెల వేతనాలు ఇచ్చిందని, గత మూడు నెలలుగా వేతనాలు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బాస్, ఫిరోజ్, నజీరొద్దీన్, మజార్, ఖాజామైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు మహిళా దినోత్సవం

నస్పూర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ పట్టణం తాళ్లపల్లి పునరావాస కాలనీలోని మదర్స్ ప్రైడ్ స్కూల్‌లో శుక్రవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ముందస్తుగా వేడుకలను నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించి విజేతలను బహుమతులు అందించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంఈవో, జిల్లా పరీక్షల అధికారి దామోదర్ రావు హాజరయ్యారు. పాఠశాల కరస్పాండెంట్ రేగళ్ల ఉపేందర్, ఇన్‌చార్జి స్వదీప్తి, నస్పూర్, కుందారం మెడికల్ ఆఫీసర్లు సమత, శ్రావ్య, సీతారాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజా, అభ్యాస పాఠశాల ప్రిన్సిపల్ సుధాతి, నస్పూర్ ఎంఆర్‌సీ సభ్యులు సింధు, మ హేష్ పాల్గొన్నారు.

గర్మిళ్ల: హైద్రాబాద్‌లోని టీఎన్‌జీవో భవన్‌లో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షురాలు కేజియా రాణి, సంయుక్త కార్యదర్శి సునీత, సభ్యులు పాల్గొన్నారు.

చెన్నూరు : చెన్నూరులోని నీటి పారుదల శాఖ కార్యాలయంలో మహిళ ఉద్యోగులను ఈఈ విష్ణు ప్రసాద్, డీఫై ఈఈ వెంకటస్వామి లు ఘనంగా సన్మానించారు.

భీమారం : మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు ఆవరణలో శుక్రవారం మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్‌బీఐ మేనేజర్ సుబ్బారెడ్డి, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ అజయ్ పాల్గొన్నారు.

కోటపల్లి : మండలంలోని దేవులవాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సువర్ణ, సబ్బురాలు కో-మలత, హెల్త్ ఆఫీసర్ కిరణ్మయి, ఉపాధ్యాయునులు అర్చన, విక్టోరియారాణి, సంధ్యారాణి, భాగ్యలక్ష్మీలను హెచ్‌ఎం శ్రీనివాసరావుతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. సీనియర్ ఉపాధ్యాయులు శ్రీమూర్తి, కొప్పుల తిరుపతి పాల్గొన్నారు.

బెల్లంపల్లి : పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత ఆధ్వర్యంలో పార్టీ కౌన్సిలర్లు, మహిళలు ఘనంగా జరుపుకున్నారు. కేక్‌కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. కౌన్సిలర్లు నెల్లి శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిరూరల్ : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపల్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు మండల తహసీల్దార్ జ్యోష్ను హాజరై మాట్లాడారు. డిప్యూటి తహసీల్దార్ కల్పన, కళాశాల వుమెన్ ఎంపవర్‌మెంట్ కో ఆర్డినేటర్ రేష్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు పాల్గొన్నారు.


నస్పూర్‌లోని మదర్స్ ప్రైడ్ స్కూల్‌లో పాల్గొన్న మహిళలు, ఉపాధ్యాయులు



బెల్లంపల్లిలో కేక్ కట్ చేస్తున్న మహిళలు..కోటపల్లిలో మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సంక్షిప్త సమాచారం

వేమనపల్లి : వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం వేమనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రత్న ప్రవీణ్‌కుమార్, ఏఈ సాయికృష్ణలతో కలిసి కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

తాండూర్: తాండూర్ మండలంలోని రేచిని, అచలాపూర్ గ్రామంలో ఉన్న ఫర్టిలైజర్ షాపులను శుక్రవారం బెల్లంపల్లి సహాయ సంచాలకులు రాజు నరేందర్, మండల వ్యవసాయ అధికారి కె. సుష్మ తనిఖీ చేశారు.

కాసిపేట : సాహిత్యం, సాంస్కృతి, సామాజిక సేవా రంగాల్లో విశిష్ట సేవలందించిన ముత్యంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న సైన్స్ టీచర్ బండ శాంకరిని నారీ రత్న అవార్డు వరించింది. శ్రీశ్రీ కళావేదిక ఈ అవార్డును ప్రకటించింది. ఈ నెల 9న విజయవాడలోని ఆశిష్ స్టూడియలో జరిగే కార్యక్రమంలో అవార్డును అందుకోనున్నారు.

నెన్నెల : రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయం, లక్ష్యాలను కళారూపంగా రూపొందించిన సంఘం శరణం గచ్చామి నాటకాన్ని మండల కేంద్రంలో గురువారం రాత్రి ప్రదర్శించారు. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం సిద్ధార్థ రామ్మూర్తి, అంబేద్కర్ యూత్ నాయకులు మల్లేష్, బానేష్, బాపు, కృష్ణస్వామి, మహేష్ పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: సింగరేణి ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయుసీ జాయింట్‌కన్సల్టెంట్ సభ్యుడిగా ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కాంపెల్లి సమ్మయ్య నియమితులయ్యారు.

మంచిర్యాలక్రైం: మంచిర్యాల పట్టణం రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందినట్లు రైల్వే ఎస్‌ఐ మహేందర్ తెలిపారు. వివరాల కోసం 87126 58596 సంప్రదించాలని తెలిపారు.

బీసీలను చైతన్యం చేయడంలో విజయం సాధించిన తీన్మార్ మల్లన్న

గర్మిళ్ల, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : బీసీలను చైతన్యం చేయడంలో తీన్మార్ మల్లన్న విజయం సాధించారని తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు మహేశ్వర్మ, జేఏసీ కన్వీనర్ చుంచు రాజ్‌కిరణ్‌లు పేర్కొన్నారు. రెండు జాతీయ పార్టీ గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు చుక్కలు చూపించి బీసీలను చైతన్యం చేయడంలో నైతిక విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న బీసీ గళంతో పట్టభద్రులు, ప్రజలు చైతన్యం అయ్యారడానికి ఈ ఎన్నికలే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ తీన్మార్‌మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో బీసీ ఉద్యమానికి మరింత ఊపు వచ్చిందని పేర్కొన్నారు. బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా త్వరలో ప్రజా చైతన్య యాత్ర మొదలు పెట్టనున్నట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పాకాల దినకర్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా కార్యదర్శి దీపక్, సభ్యులు సాయి కుమార్,కిరణ్, శ్రావణ్, బీసీ నాయకులు మనోహర్, వెంకటయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి


లక్సెట్టిపేట, మార్చి 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో శానిటేషన్, స్వీపర్, సెక్యూరిటి, పేషెంట్ కేర్ విభాగంలో ఎనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సీఐటియు ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌కు కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఆసుపత్రిలో పనిచేసే కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, ప్రతీ నెల 1వ తారీకున వేతనం అందేట్లు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సీఐటియు నాయకులు రంజిత్, సతీష్ ఉన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

జైపూర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో శుక్రవారం చెన్నూరు అభివృద్ధిపై రివ్యూ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కుమార్ దీపక్, అన్ని విభాగాల అధికారులు హాజరయ్యారు. చెన్నూరు నియోజకవర్గంలోని అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

● వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. హైవే రోడ్ లైన్స్ వారు ఇందారంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, ఎస్‌ఐ శ్రీధర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫయాజ్, గడ్డం ప్రసాద్ గౌడ్, విశ్వంభర్‌రెడ్డి, సుంకరి శ్రీనివాస్, జక్కుల వెంకటేశం పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్, కలెక్టర్ కుమార్ దీపక్



మగువా నీకు వందనం
4
● నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కమిషనర్‌గా అంబర్‌కిషోర్ ఝా



మంచిర్యాలక్రైం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): ఐపీఎస్ అధికారుల బదిలీలలో భాగంగా రామగుండం సీపీ ఎం. శ్రీనివాస్‌ను సీఐడీకి బదిలీ చేయగా వరంగల్ పోలీసు కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న అంబర్ కిషోర్ ఝా రామగుండం కమిషనర్‌గా బదిలీ పై వచ్చారు. 2009 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన అంబర్ కిషోర్ ఝా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏఎస్పీగా 2012 వరంగల్ ఓఎస్‌డీ, అదనపు ఎస్పీగా పని చేయడంతో పాటు 2014లో వరంగల్ ఎస్పీగా పని చేశారు. బదిలీల్లో భాగంగా రామగుండం పోలీసు కమిషనరేట్ సీపీగా బాధ్యతలు చేపట్టనున్నారు.


పరీక్షా కేంద్రాల వద్ద భారీ బందోబస్తు



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంచిర్యాల డీసీపీ భాస్కర్

మంచిర్యాలక్రైం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): మంచి ర్యాల పట్టణంలో డీసీపీ భాస్కర్ శుక్రవారం ప్రభు త్వ జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్ష సెంటర్‌తోపాటు ఇతర కేంద్రాలను పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బందోబస్తు నిర్వహిస్తు న్న అధికారులకు, సిబ్బందికి తగు సూ చనలు చేశారు. పేపర్ ఎస్కాట్ ఉన్న సిబ్బంది క్వశ్చన్ పేపర్ తీసుకొని వచ్చేటప్పుడు, ఆన్సర్ సీట్ తీసుకుని వెళ్లేటప్పుడు ఎస్కాట్ సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రం వద్ద 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందని కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పా టు చేశామని తెలిపారు. ఆయనతో పాటు మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, పట్టణ సీఐ ప్రమోద్‌రావులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు మోక్షం





గోదావరిపై వంతెన నిర్మాణానికి చేస్తున్న సాయిల్ టెస్ట్ (ఫైల్)

- జిల్లా కేంద్రంలో వివిధ పనులకు రూ.199 కోట్లు మంజూరు
- జీవో విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ఆరు లేన్ల రహదారి విస్తరణకు గ్రీన్ సిగ్నల్
- గోదావరిపై వంతెన నిర్మాణానికి తొలగిన అడ్డంకులు

మంచిర్యాల, మార్చి 7(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు రూ. 199కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్ ఈ నెల 6వ తేదిన జీవో నంబర్ 99ను జారీ చేశారు. దీంతో కొన్ని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పనులకు మోక్షం కలిగినట్లయింది. మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు కృషితో జిల్లా కేంద్రంలో ఆరులేన్ల రహదారి విస్తరణ, గోదావరిపై వంతెనతో పాటు పలు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి.

ఆరులేన్ల రహదారి విస్తరణ...

జిల్లా కేంద్రంలోని లక్ష్మీటాకీస్ చౌరస్తా నుంచి రాళ్లవాగు మీదుగా రంగంపేట వరకు, అక్కడి నుంచి పాత మంచిర్యాల-అండాలమ్మ కాలనీ వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును విస్తరించి పాత మంచిర్యాల వద్ద ఎన్‌హెచ్-63 రహదారికి అనుసంధానం చేయనున్నారు. రహదారి విస్తరణలో భాగంగా బైపాస్ రోడ్డులోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద రాళ్లవాగుపై ఉన్న కాజ్‌వే వంతెన స్థానంలో హైలెవల్ వెంతెన నిర్మాణం కూడ చేపట్టనున్నారు.

జిల్లా కేంద్రంలో బెల్లంపల్లి వైపు నుంచి ఐబీ చౌరస్తా మీదుగా లక్షెట్టిపేట వైపు వెళ్లే, లక్షెట్టిపేట నుంచి బెల్లంపల్లి వైపు వచ్చిపోయే వాహనాలు ప్రస్తుతం ఉన్న బైపాస్ మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. అసలే ఇరుకు రోడ్లు కావడం వాహనాల రద్దీ విపరీతంగా ఉండడంతో తరుచుగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బైపాస్‌రోడ్డు చుట్టు పక్కల నివాసముండే ప్రజలు కూడ వాహనాల రద్దీతో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా లక్ష్మీటాకీస్ చౌరస్తా నుంచి అమరవీరుల స్తూపం వరకు అధికంగా ట్రాఫిక్ ఉండడంవల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం ఆ రోడ్డును ఆరు వరుసలుగా విస్తరిం చేందుకు ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పనున్నాయి. అలాగే కాజ్‌వే స్థానంలో హైలెవల్ వెంతెన నిర్మాణం జరుగనుండడంతో పాత మంచిర్యాల, రంగంపేట, అండాలమ్మకాలనీ, పవర్ సిటీ కాలనీ ప్రజలకు రాకపోకలకు సులువు కానున్నాయి. అలాగే అండాలమ్మ కాలనీ నుంచి పాత మంచిర్యాల ఎన్‌హెచ్-63 వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును ఆరు వరుసలుగా విస్తరించి ఉండ డంతో ఆయాకాలనీల ప్రజలకు రవాణ సౌకర్యం మరింత మెరుగు పడనుంది. కాగా పాత మంచి ర్యాల వద్ద రోడ్డు విస్తరణ జరుగనుండడంతో స్థానికంగా నివాస గృహాలు...

మిగతా 5లో

ప్లకార్డులతో ఆశా వర్కర్ల నిరసన

లక్షెట్టిపేట, మార్చి 7(ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లాలో ఆశ వర్కర్‌పై జరిగిన దాడికి నిరసనగా సీఐటీయు ఆద్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిఐటీయు నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేసారు. ఈసందర్భంగా సీఐటియు జిల్లా నాయకుడు దుంపల రంజిత్ మాట్లాడుతూ గత నెల శివరాత్రి పండగ రోజున విధులు నిర్వహించుకుని ఇంటికి వెళ్తున్న ధళిత ఆశా వర్కర్‌పై జరిగిన అత్యాచారాన్ని సీఐటీయు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రోజు రోజుకు మహిళ ఉద్యోగులకు రక్షణ లేకుండా పోయిందని నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో నాయకులు సతీష్, నవీన్ తదితరులు ఉన్నారు.

జన్నారం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : జగిత్యాల జిల్లా రాయికల్‌లో ఆశా వర్కర్‌పై అత్యాచారానికి పాల్పడిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని కోరుతూ శుక్రవారం జన్నారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశా వర్కర్లు నిరసన తెలిపారు. వీరి నిరసనగా సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ విధులు ముగించుకుని వెళ్తున్న ఆశా వర్కర్‌పై ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడని, ఈ ఘటన జరిగి వారం రోజులవుతున్నా పోలీసులు ఇప్పటి వరకు నిందితున్ని అరెస్టు చేయడం పోవడం సరైంది కాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళ రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నిందితున్ని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

జనరిక్ ఔషధాలు ఆరోగ్య సంరక్షణలో ముఖ్య పాత్ర పోషిస్తాయి

● డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్

జన్నారం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : జనరిక్ ఔషదాలు ఆరోగ్య సంరక్షణలో ముఖ్య పాత్ర పోషిస్తాయని డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం జన్నారం మండల కేంద్రంలో ప్రధానమంత్రి భారతీయ జనరిక్ ఔషధ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లాకు మూడు జనరిక్ ఔషద కేంద్రాలు మంజూరయ్యాయని, జన్నారం, బెల్లంపల్లి, మంచిర్యాలలో ఈ కేంద్రాలను ప్రారంభించామన్నారు. జనరిక్ ఔషధాల ధర 80 నుంచి 90 శాతం తక్కువగా ఉంటుందని, ప్రపంచ ఆరోగ్య సంరక్షణలో జనరిక్ ఔషధం ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారి అనిత, డీపీవో ప్రశాంతి, డాక్టర్‌లు పద్మ, జిల్లా ఫార్మాసిస్టు ఉమాశ్రీశంకర్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ చందన, , మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

జైపూర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని డీఈవో యాదయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని టేకుమట్ల ప్రభుత్వ పాఠశాల, కుందారంలోని జిల్లా పరిషత్ పాఠశాల, శెట్‌పల్లిలోని జిల్లా పరిషత్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. టేకుమట్ల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కిచెన్ రూం పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. అనంతరం కుందారం, శెట్‌పల్లిలోలోని పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులు చదువు విషయంలో అశ్రద్ద చేయవద్దని, చదువుకుంటేనే ఎన్నో ప్రయోజనాలుంటాయని సూచించారు.

చెత్తబండ్లను అడ్డుకుని నిరసన

కాసిపేట, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : బెల్లంపల్లి మున్సిపాలిటీ నుంచి కాసిపేట మండలంలోని సోమగూడెం 1వ గని సమీపంలో చెత్తను పారేయడానికి వచ్చిన చెత్తబండ్లను శుక్రవారం స్థానిక యువకులు అడ్డుకుని నిరసన తెలిపారు. కొంత కాలంగా బెల్లంపల్లి చెత్తను కాసిపేట పరిసర ప్రాంతాల్లో పడేయడాన్ని నిరసిస్తూ ఆందోళనలు చేస్తున్నారు. మళ్లీ శుక్రవారం చెత్త వాహనాలను తీసుకుని వస్తుండగా సోమగూడెం టోల్‌గెట్ వద్ద స్థానికులు చెత్త వాహనాలను అడ్డుకుని నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న కాసిపేట ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానికులను సముదాయించేందుకు చూడగా యువకులు చెత్త ట్రాక్టర్ టైర్లలో గాలి తీయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం పోలీసులు బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. చెత్తను సోమగూడెంలో పడేయమని కమిషనర్ చెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రాజం, రాజు, సది, ఎల్లయ్య, ధర్మయ్య, గణేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం

గర్మిళ్ల, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 16 నుంచి 23వ తేదీ వరకు గోవాలో జరగనున్న జాతీయ స్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు ఎంపికైన జిల్లా క్రీడాకారులు పల్లెం రాజలింగు, బోనగిరి హర్షవర్ధన్‌ను శుక్రవారం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల ముకేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్‌రావు, ఉమ్మడి జిల్లా జాయింట్ సెక్రటరీ రాంచందర్, బాక్సింగ్ కోచ్ రాజేష్, చంద్రమోహన్‌గౌడ్, జిల్లా అసోషియేషన్ ఉపాధ్యాక్షుడు భాస్కర్ల వాసు, సభ్యులు పాల్గొన్నారు.

అప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

మంచిర్యాలక్రైం, మార్చి 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థిని, విద్యార్థులు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 10న ఉదయం గంటలకు నిర్వహించే ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ వై. రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్రెంటిస్ సమయంలో పదివేల నుంచి 12వేల వరకు స్టైఫండ్ ఉంటుందని ఎలక్ట్రీషియన్, పిట్టర్, టర్నర్, కోపా, మెకానికల్ డీజిల్, మెకానిక్ మోటార్ వెహికిల్ విభాగాలలో అప్రెంటిసిప్ ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపార.

ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి



ఏసీపీకి వినతి పత్రం అందిస్తున్న నాయకులు

బెల్లంపల్లి, మార్చి 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాతబస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ట్రాఫిక్ సమస్యలు తలెత్త కుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఏసీపీ రవికుమార్‌కు ఎంసీపీఐ యునాయ కులు వినతి పత్రం అందించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పార్కింగ్ స్థలం లేకపోవడంతో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతుందని పేర్కొన్నారు. రాత్రి సమయంలో మాత్రమే రావాల్సిన హెవీ వెహికిల్స్, గూడ్స్ వెహికిల్స్ ఉదయం వస్తుండ డంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొందరు వ్యాపారస్తులు రహదారిపైనే లారీలను, ట్రాలీలను నిలుపు తూ వివిధ వస్తువులను లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తున్నారన్నారను.

ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారస్తులపై చట్టరీత్య చర్యలు తీసు కోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేం ద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేశ్, నాయకులు రమేశ్, సతీష్, రామకృష్ణ, శ్రీనివాస్‌లు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైపై ఎస్సీ కమిషన్ సభ్యుడికి ఫిర్యాదు

నస్పూర్, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్సీ ఎన్ని కల సందర్భంగా తీగల్ పహాడ్ పోలింగ్ కేంద్రం వద్ద జరిగిన ఘటనలో నస్పూర్ ఎస్సై తన పట్ల అనుచితంగా వ్యవహరించడంతో పాటు వేధింపులకు గురి చేస్తూ తప్పుడు కేసులు నమోదు చేసారని ఎన్‌టీపీసీలో జాతీయ ఎస్సీ కమి షన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్‌ను శుక్రవారం కలిసి ఫిర్యాదు చేసినట్లు బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్రె చక్రవర్తి తెలిపాడు. జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌తో కలిసి ఎస్సైపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కక్షపూరితంగా వ్యవహరిస్తూ వేధింపులకు గురి చేస్తున్నా డని, ఆయన వలన తనకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఉన్నతా ధికారులతో మాట్లాడుతానని వడ్డేపల్లి రాంచందర్ చెప్పినట్లు కుర్రె చక్రవర్తి పెర్కొన్నారు.



జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాంచందర్‌కు పిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

15 రోజులుగా నిలిచిన విద్యుత్

● నీరందక బీటలు వారిన పొలాలు

భీమారం, మార్చి 7 (ఆంధ్రజ్యోతి) : 15 రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో భీమారం మండలంలోని ఖాజీపల్లి గ్రామ శివారులో పది ఎకరాల పంట పొలాలు బీటలు వారాయి. గ్రామానికి చెందిన గోదారి ప్రభాకర్‌కు చెందిన 3 ఎకరాలు, గోత్రాల తిరుపతికి చెందిన 4 ఎకరాలు, గోదారి తిరుపతికి చెందిన 3 ఎకరాలు వరి పంటను సాగు చేశారు. పంట పొలాలకు నీరందించేందుకు బోర్లు ఉపయోగిస్తున్నారు. బూరుగుపల్లి గ్రామంలోని ఫీడర్ నుంచి పొలాలకు విద్యుత్ సరఫరా అవుతుంది. ట్రాన్స్ ఫార్మర్ కాలిపోవడంతో 15రోజుల నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో పంటలు ఎండి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులకు తెలపడంతో తక్కువ ఓల్టేజీతో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతుందని, ఎక్కువ ఓల్టేజీ ట్రాన్స్‌ఫార్మర్ తీసుకుంటే సమస్య ఉండదని చెప్పడంతో రూ. 9 వేల డీడీ సైతం కట్టామని రైతులు పేర్కొన్నారు. డీడీ కట్టి రోజులు గడుస్తున్నా అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం లేదని, దీంతో నీరు లేక తమ పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాదికారులు స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి తమ పంట లకు నీరందించాలని కోరుతున్నారు. ఈ విషయమై మండల ఏఈవో శంకర్‌ను వివరణ కోరగా రైతులు డీడీలు కట్టిన మాట వాస్తవమేనని, 25 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ కోసం ఆలస్యమైందని త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.



బీటలు వారిన పంట పొలం